TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 346 | ఆదివారం 29 మార్చి 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00


## మెట్రో స్వాధీన తీర్మానానికి

# తెలంగాణ అసెంబ్లీ ఆమోదం

### మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2 లో..



తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైలును స్వాధీనం చేసుకోవడానికి సంబంధించి దాదాపు అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయి. ఈ నెల 31 నుంచి మెట్రో రైలును నడిపించేందుకు సర్కారు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెట్రో స్వాధీన తీర్మానం ప్రవేశపెట్టారు. మెట్రో స్వాధీన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.



## ఇరాన్‌పై భూతల దాడులు చేసే ఉద్దేశం లేదు.. అమెరికా విదేశాంగ మంత్రి..

ఇరాన్‌పై అనుకున్న సమయం కంటే ముందే దాడులను ముగిస్తామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో అన్నారు. మరికొన్ని వారాల్లో ఇరాన్ యుద్ధం ముగుస్తుందని తెలిపారు. ఇరాన్‌పై భూతల దాడులు చేయాల్సిన అవసరం లేకుండానే తమ లక్ష్యాలను సాధిస్తామని అన్నారు.

వార్త 2లో



## కేటీఆర్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన మంత్రి వాకిటి శ్రీహరి..

తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీల్లో తాము పాల్గొనమంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి వాకిటి శ్రీహరి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మత్తు వదిలించుకోవడానికే మైదానంలోకి రమ్మంటున్నామని ఎద్దేవా చేశారు.

వార్త 2లో



## ఐపీఎల్ వేళ యువతకు సీపీ సజ్జనార్ కీలక సూచనలు..

యువతకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక సూచనలు చేశారు. బెట్టింగ్ ఊబిలో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. బెట్టింగ్ వల్ల అప్పులు పెరిగి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దాని జోలికి వెళ్ల కుండా క్రికెట్‌ను కేవలం క్రీడగా మాత్రమే ఆస్వాదించాలని యువతకు పిలుపునిచ్చారు

వార్త 2లో

## అసెంబ్లీలో మైనింగ్ అంశంపై

# వాడివేడి చర్చ...

### హరీశ్ రావు సంచలన ఆరోపణలు



తెలంగాణ అసెంబ్లీలో మైనింగ్ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కంచె చేను మేసినట్లు... రక్షకుడే భక్షకుడిలా మారినట్లు అక్రమ మైనింగ్ జరుగుతోంది' అని విమర్శించారు. నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోందని.. రాఘవ కన్స్ట్రక్షన్స్ నడుపుతున్న క్రషర్లకు ఎలాంటి అనుమతులు లేవని ఆయన ఆరోపించారు. క్రషర్ నడపాలంటే 8 రకాల అనుమతులు కావాలని.. కానీ నిబంధనలు పాటించకుండా నడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండిపడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. మైనింగ్ శాఖ ఇప్పటికే షోకాజ్ నోటీసులు, డిమాండ్ నోటీసులు ఇచ్చినా చర్యలు జరగడం లేదని మాజీ మంత్రి తెలిపారు.


వార్త 2లో

## కాళేశ్వరం పాపం కేసీఆర్‌దే:

# కేంద్ర మంత్రి బండి సంజయ్

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి తెలంగాణ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి, కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యం, కవిత కొత్త పార్టీ, తాజా రాజకీయ పరిణామాలపై బండి సంజయ్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని బండి సంజయ్ స్పష్టం చేశారు.

వార్త 2లో



## నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి పథకాలకు అండగా నిలుస్తున్నాం : పొన్నం



హైదరాబాద్:

బలహీన వర్గాలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిసిల గురించి మాట్లాడుతుంటే బిఆర్ఎస్ వాకౌట్ చేసిందని, బిసి రిజర్వేషన్ల పెంపు సమయంలో కూడా వాకౌట్ చేశారని సభలో బి సిల అంశం వచ్చినప్పుడల్లా బిఆర్ఎస్ బయటకు వెళుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా బిసి రిజర్వేషన్ల పెంపు అంశంపై తెలంగాణ అసెంబ్లీ లో పొన్నం మాట్లాడారు. నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి పథకాలకు అండగా నిలుస్తున్నామని తెలియజేశారు. బిసిల అభివృద్ధి కోసం విపక్ష నేతలు మంచి సలహాలు ఇవ్వాలని పొన్నం సూచించారు. విద్యార్థుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, గురుకులాల్లో మౌలిక వసతులు పెంచుతున్నామని అన్నారు. పోలీసుల భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, డ్రగ్స్ కట్టడి చేస్తున్నాం అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఈ ప్రాజెక్టు డబుల్ ఇంజిన్ సర్కార్ అభివృద్ధికి ఓ ఉదాహరణ : మోడీ

ఉత్తర్ ప్రదేశ్:



నొయిడా సెమీకండక్టర్ ఫ్యాక్టరీ శిలన్యాస్ చేశాం అని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. నోయిడా ఎయిర్ పోర్టును, మీరట్ మెట్రో విస్తరణ ప్రారంభించాం అని అన్నారు. ఈ సందర్భ ంగా నొయిడా లో మోడీ ప్రసంగించారు. 2003 లో దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి హయాంలోనే ఈ ఎయిర్ పోర్టు మంజూరైందని, కానీ ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు పట్టించుకోలేదు అని విమర్శించారు. ఈ విమా నాశ్రయం మల్టీమోడల్ కనెక్టివిటి కలిగి ఉంది అని తెలి యజేశారు. ఈ కష్టకాలంలో దేశమంతా ఒక్కటై పోరా డాలి అని.. ఈ కష్టకాలంలో దేశం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించాలి అని సూచించారు. ప్రతి రెండు నిముషాలకు ఓ విమానం ఇక్కడి నుంచి ఎగురుతుంది అని.. సంవత్సరాల నుంచి ఈ ఎయిర్ పోర్టు అభివృద్ధి చెందకుండా విపక్షం అడ్డు కుంది అని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టులన్నీ ఉత్తరప్రదేశ్ అభి వృద్ధికి దోహదం చేస్తాయి అని.. నొయిడా ఎయిర్ పోర్టు వల్ల యూపీ రైతులకు చాలా లబ్ధి చేకూరుతుంది అని అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఓ ఉదాహరణ అని మోడీ పేర్కొన్నారు.

# మెట్రో స్వాధీన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం

## మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలి
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైలును స్వాధీనం చేసుకోవడానికి సంబంధించి దాదాపు అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయి. ఈ నెల 31 నుంచి మెట్రో రైలును నడిపించేందుకు సర్కారు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెట్రో స్వాధీన తీర్మానం ప్రవేశపెట్టారు. మెట్రో స్వాధీన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.



### తీర్మానాలు ఏకపక్షంగా ఆమోదించడం సరికాదు: హరీష్‌రావు

అసెంబ్లీలో తీర్మానాలను ఏకపక్షంగా ఆమోదించడం సరికాదని ఎమ్మెల్యే హరీష్‌రావు పేర్కొన్నారు. మెట్రో తీర్మానంపై సభలో చర్చించలేదని అన్నారు. మెట్రో తీర్మాన ఆమోదం ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం అంటూ మండిపడ్డారు. ఖనిజాలపై ఏటా ఆదాయం పెరుగుతోందని తెలిపారు. మైనింగ్ శాఖలో అనేక అక్రమాలు జరుగుతున్నాయంటూ ఆరోపించారు. తాను అన్ని ఆధారాలతోనే మాట్లాడుతున్నానన్నారు. తెలంగాణకు వచ్చే ప్రతి రూపాయిని కాపాడుకోవాలని కోరారు.

### ప్రభుత్వానికి ఎల్‌అండ్‌టీ విజ్ఞప్తి..

నష్టాలతో సతమతమవుతున్నామని, మెట్రో రైలు నిర్వహణ నుంచి తప్పుకొంటామని నాలుగైదేళ్లుగా ఎల్‌అండ్‌టీ సంస్థ చెబుతోంది. ఇదే విషయాన్ని గత సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లింది. సుదీర్ఘ చర్చల తర్వాత ఎల్‌అండ్‌టీ వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణంతో పాటు సంస్థ ఈక్విటీ వాటా రూ.2 వేల కోట్లను చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఎల్‌అండ్‌టీ నుంచి మెట్రో రైలును టేకోవర్ చేసిన తర్వాత ఎలాంటి మార్పులు లేకుండానే ప్రభుత్వం కార్యకలాపాలను నిర్వహించనుంది.

# ఇరాన్‌పై భూతల దాడులు చేసే ఉద్దేశం లేదు.. అమెరికా విదేశాంగ మంత్రి..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఇరాన్‌పై అనుకున్న సమయం కంటే ముందే దాడులను ముగిస్తామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో అన్నారు. మరికొన్ని వారాల్లో ఇరాన్ యుద్ధం ముగుస్తుందని తెలిపారు. ఇరాన్‌పై భూతల దాడులు చేయాల్సిన అవసరం లేకుండానే తమ లక్ష్యాలను సాధిస్తామని అన్నారు. తమ దాడులు మరో రెండు, మూడు వారాల్లో పూర్తవుతాయని, అప్పటికి టెహ్రాన్ పూర్తిగా బలహీనపడుతుందని పేర్కొన్నారు .ఫ్రాన్స్‌లో జీ-7 ప్రతినిధులతో సమావేశమైన అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో రుబియో మాట్లాడారు. 'హోర్ముజ్‌లో జరిగే చమురు రవాణాపై ఇరాన్ సుంకాలు విధించకుండా నిరోధించడమే మా తక్షణ కర్తవ్యం. ఆ సుంకాల వల్ల అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. యుద్ధం ముగింపుపై చర్చల కోసం ఇరాన్ పాలకవర్గం మాకు సందేశాలు పంపింది. అయితే మేం ప్రతిపాదించిన శాంతి ప్రణాళికపై మాత్రం ఇప్పటివరకు స్పందించలేదు' అని రుబియో తెలిపారు.పశ్చిమాసియాలో అమెరికా తన సైనిక బలగాల మోహరింపును ఇటీవల భారీగా పెంచిన సంగతి తెలిసిందే . ఈ విషయంపై కూడా రుబియో మాట్లాడారు. 'ఇరాన్‌పై భూతల దాడులు చేయాలని మేం అనుకోవడం లేదు. కానీ, అత్యవసర పరిస్థితులు తలెత్తితే మాత్రం భూతల దాడులకు దిగక తప్పదు. అందుకే అమెరికా దళాలు ఇరాన్ చుట్టూ మోహరిస్తున్నాయి' అని రుబియో స్పష్టం చేశారు.

# అసెంబ్లీలో మైనింగ్ అంశంపై వాడివేడి చర్చ...

### హరీశ్ రావు సంచలన ఆరోపణలు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ అసెంబ్లీలో మైనింగ్ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కంచె చేను మేసినట్లు... రక్షకుడే భక్షకుడిలా మారినట్లు అక్రమ మైనింగ్ జరుగుతోంది' అని విమర్శించారు. నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోందని.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ నడుపుతున్న క్రషర్లకు ఎలాంటి అనుమతులు లేవని ఆయన ఆరోపించారు. క్రషర్ నడపాలంటే 8 రకాల అనుమతులు కావాలని.. కానీ నిబంధనలు పాటించకుండా నడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండిపడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. మైనింగ్ శాఖ ఇప్పటికే షోకాజ్ నోటీసులు, డిమాండ్ నోటీసులు ఇచ్చినా చర్యలు జరగడం లేదని మాజీ మంత్రి తెలిపారు. అనుమతులు లేని క్రషర్‌ను మూసివేయాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు మైనింగ్ శాఖ లేఖ రాసినా ఎలాంటి చర్యలు లేవని మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు.ఒక క్రషర్ కంపెనీ వల్ల కాలుష్యం పెరుగుతోందని ట్వీట్ పెట్టానని.. ఈ ట్వీట్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారని సభలో హరీశ్ తెలిపారు. 'విచారణ జరిపిస్తారని అన్నారు మంచిదే. పొంగులేటి మంత్రిగా ఉన్నప్పుడు విచారణ జరపడం పద్ధతి కాదు. మంత్రి పదవికి పొంగులేటి రాజీనామా చేసిన తర్వాత విచారణ జరిపించాలి' అని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. 'నాకు పొంగులేటి మంచి మిత్రుడు. ఆయన, నేను కలిసి పనిచేశాం. నాకు వ్యక్తిగత ఉద్దేశాలు లేవు. గతంలో మేం తప్పులు చేశాం కాబట్టి మీరు తప్పులు చేస్తామనడం మంచిది కాదు. ఓబుళాపురం మైన్స్‌పై కూడా సభలో చర్చ జరిగింది. ఓబుళాపురం మైన్స్ విషయంలో హౌస్ కమిటీ వేశారు. ఆరోపణలు చేసిన నాగం జనార్ధన్ రెడ్డిని హౌస్ కమిటీకి హెడ్‌గా పెట్టారు. తప్పు చేయకపోతే హౌస్ కమిటీ వేయండి. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి' అంటూ హరీశ్ రావు పట్టుబట్టారు.

### మంత్రి శ్రీధర్ బాబు సీరియస్

హరీశ్ రావు వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. హరీశ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. 'విచారణ కోరారు... జరిపిస్తామని అన్నాం.. ఇంకా ఏంటి. మంత్రి పేరు ఎలా తీసుకుంటారు. హరీశ్ రావు చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి. మంత్రి ఎందుకు రాజీనామా చేయాలి. అడ్డగోలు ఆరోపణలు సరికాదు. హరీశ్ మాటలు రికార్డ్ నుంచి తొలగించాలి' అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

### మంత్రి పొంగులేటిని టార్గెట్ చేస్తున్నారు: సీతక్క

హరీష్ రావు అసలు ఉద్దేశం ఏంటో చెప్పాలని మంత్రి సీతక్క అన్నారు. కేసీఆర్ హయాంలో 40 క్రషర్లకు పర్మిషన్ ఇచ్చారని గుర్తుచేశారు. కావాలని మంత్రి పొంగులేటిని టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా మంత్రుల పేర్లు తీస్తున్నారన్నారు. పదేళ్ల అక్రమాలపై విచారణ చేయాలని మంత్రి సీతక్క అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. పదేళ్లు జరిగిన మైనింగ్‌పై విచారణ జరిపిద్దామన్నారు. పదేళ్ల అడ్డగోలుగా ఇసుక దోపిడి చేశారని ఆరోపించారు. తప్పు చేసిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. హరీశ్ రావు కోరినట్లు హౌస్ కమిటీ అడగడం సరికాదని.. విచారణ జరిపి తామే చర్యలు తీసుకుంటామని మంత్రి వివేక్ స్పష్టం చేశారు. సాండ్ మాఫియాలో దళితులను కొట్టినప్పుడు ఎందుకు హౌస్ కమిటీ వేయలేదని వివేక్ ప్రశ్నించారు.

### హరీశ్ నీ వ్యాఖ్యలు వెనక్కి తీసుకో: మంత్రి శ్రీధర్

వెంటనే మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. క్రషన్ కంపెనీకి సంబంధించి చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారని.. కానీ బీఆర్ఎస్ వెనక్కి పోతోందన్నారు. మంత్రి శ్రీనివాస్ రెడ్డిపై వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఆ కంపెనీలో మంత్రి డైరెక్టర్ కాదని.. చైర్మన్ కాదని.. ఆ కంపెనీతో మంత్రికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వారి కుటుంబ సభ్యులకు వ్యాపారం ఉంటే తప్పా అని ప్రశ్నిస్తూ.. ఆ కంపెనీ తప్పు చేస్తే చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

### తప్పయితే ఉరిశిక్ష వేయండి.. హరీశ్ సవాల్

ఈ క్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు సభలో సంచలన కామెంట్స్ చేశారు. తన వ్యాఖ్యలు తప్పయితే ఉరిశిక్ష వేయాలని సవాల్ విసిరారు. వ్యాపారం చేయడం తప్పు కాదని... కానీ మైనింగ్ లైసెన్స్ లేకుండా క్రషర్ నడపడం తప్పన్నారు. క్రషర్‌కు రాష్ట్ర పొల్యూషన్ బోర్డు అనుమతి ఇవ్వాలని.. కేంద్ర పర్యావరణ అనుమతులు అవసరం లేదని హరీశ్ వెల్లడించారు. వెంటనే ప్యానెల్ స్పీకర్ బాలు నాయక్ స్పందిస్తూ.. 'హరీష్ రావు మీ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి' అని కోరారు. వెంటనే హరీశ్ రావు మైక్ కట్ చేసిన స్పీకర్.. బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌కు మాట్లాడే అవకాశం ఇచ్చారు. ఈ క్రమంలో పాల్వాయి హరీశ్ మాట్లాడుతుండగా సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. మైనింగ్ అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఈ చర్చతో అసెంబ్లీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# కేటీఆర్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన మంత్రి వాకిటి శ్రీహరి..

హైదరాబాద్: తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీల్లో తాము పాల్గొనమంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి వాకిటి శ్రీహరి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మత్తు వదిలించుకోవడానికే మైదానంలోకి రమ్మంటున్నామని ఎద్దేవా చేశారు. మైదానంలోకి తాము రామంటూ కేటీఆర్ అంటుంటే ఏం చేయగలమని అన్నారు. 'మావి వేరే గేమ్స్, కేటీఆర్‌వి మరో రకమైన గేమ్స్' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు మంత్రి. బీఆర్ఎస్ వాళ్లు ఆడే గేమ్స్ పెట్టడం సాధ్యం కాదు కదా? అంటూ చురకలు అంటించారు మంత్రి వాకిటి శ్రీహరి. తాము ఫిట్ తెలంగాణ కోసం ప్రయత్నం చేస్తున్నామని.. ఆరోగ్య తెలంగాణ ఉండాలని సీఎం ఆలోచన చేస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రజాప్రతినిధులు క్రీడలు ఆడడం వల్ల విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో పిల్లలకు డ్రగ్స్ వంటి ఆలోచనలు రాకుండా ఆటల వైపు మళ్లుతారని వాకిటి పేర్కొన్నారు. కాగా, నేటి నుంచి రెండ్రోజులపాటు జరిగే లెజిస్లేచర్ స్పోర్ట్స్ మీట్-2026లో తమ పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పాల్గొనరంటూ ఎమ్మెల్యే కేటీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు.ప్రజా సమస్యలపై చర్చించకుండా క్రీడా పోటీలు అవసరమా? అంటూ ప్రశ్నించారు కేటీఆర్. శాసనసభ సమయం వృథా చేయడం తగదని.. కనీసం ఇంకో 10 రోజులు సమావేశాలను కొనసాగించాలని అన్నారు. దీనిపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందిస్తూ పైవిధంగా కౌంటర్ ఇచ్చారు. కాగా, ఈరోజు మధ్యాహ్నం హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా ప్రజాప్రతినిధులకు క్రీడా పోటీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# కాళేశ్వరం పాపం కేసీఆర్‌దే: కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి తెలంగాణ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి, కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యం, కవిత కొత్త పార్టీ, తాజా రాజకీయ పరిణామాలపై బండి సంజయ్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..'కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపి పెట్టుకొని ప్రాజెక్టును డిజైన్ చేసింది ఆయనే. ఈ ప్రాజెక్టు కుంగిపోవడానికి, ప్రజా ధనం వృథా కావడానికి కేసీఆర్ నిర్ణయాలే కారణం. ప్రజలు ప్రతి విషయాన్నీ గమనించి సరైన నిర్ణయం తీసుకుంటున్నారు' అని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడంలో అధికార ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉంది. ప్రజలు సైతం ఆయన భాషపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరీ దిగజారిపోయి.. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన వ్యవహార శైలి మార్చుకుంటే మంచిది' అని అన్నారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెడతారనే ప్రచారంపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ..'తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ స్థాపించే హక్కు కలిగి ఉంటారు. అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించింది. కవిత కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచనను స్వాగతిస్తున్నాం' అని అన్నారు.

# ఐపీఎల్ వేళ యువతకు సీపీ సజ్జనార్ కీలక సూచనలు..

హైదరాబాద్:

క్రికెట్ అభిమానులకు ఐపీఎస్-2026 పండుగ మట్నదలైంది. ఇవాళ(శనివారం) రాత్రి 07:30 గంటలకు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనున్నాయి. ఐపీఎల్ 19వ సీజన్ మే 31 వరకు నిర్వహించనున్నారు. ఈ లీగ్‌లో మొత్తంగా 10 జట్లు తలపడనుండగా.. 74 మ్యాచ్‌లు జరుగనున్నాయి.

### సీపీ సజ్జనార్ హెచ్చరిక..

అయితే, ఐపీఎల్ అంటే గుర్తొచ్చే మరో విషయం బెట్టింగ్. ఈ సమయంలో బెట్టింగ్ రాయుళ్లు రెచ్చిపోతుంటారు. అమయాక యువతను లక్ష్యంగా చేసుకుని కోట్లు దండుకుంటుంటారు. ఐపీఎల్ వేళ వందల కోట్ల రూపాయలు చేతులు మారుతుంటాయి. ఈ సందర్భంగా యువతకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక సూచనలు చేశారు. బెట్టింగ్ ఊబిలో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. బెట్టింగ్ వల్ల అప్పులు పెరిగి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దాని జోలికి వెళ్లకుండా క్రికెట్‌ను కేవలం క్రీడగా మాత్రమే ఆస్వాదించాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రచారంతో ఇప్పటికే వందల యాప్‌లు నిషేధించినట్లు సజ్జనార్ తెలిపారు. టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కొత్తగా బెట్టింగ్ దందా చేస్తున్నారని మండిపడ్డారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే ఇన్‌ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆన్‌లైన్‌తోపాటు ఆఫ్‌లైన్ బెట్టింగ్‌పైనా ప్రత్యేక నిఘా పెట్టినట్లు హెచ్చరించారు. ఫామ్ హౌస్‌లు, రహస్య ప్రదేశాల్లో జరిగే బెట్టింగ్‌లపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు. బెట్టింగ్ మాఫియా చేతుల్లో పడకుండా యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా 94906 16555 వాట్సాప్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ వీడియో సందేశం విడుదల చేశారు.




# తమిళనాడు ఎన్నికలు: డీఎంకే అభ్యర్థుల పూర్తి జాబితా విడుదల.. పన్నీర్‌సెల్వంకు టికెట్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నగారా మోగడంతో, అధికార ద్రావిడ మున్నేట్ర కజగం (డీఎంకే) తమ అభ్యర్థుల పూర్తి జాబితాను ప్రకటించి ఎన్నికల సమరానికి సర్వసన్నద్ధమైంది. రాష్ట్రంలో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు.శుక్రవారం విడుదల చేసిన ఈ జాబితా ప్రకారం, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తన సిట్టింగ్ స్థానమైన కోలత్తూరు నుంచే మరోసారి పోటీ చేయనున్నారు. ఆయన కుమారుడు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ చెన్నైలోని చేపాక్-ట్రిప్లికేన్ నుంచి తిరిగి బరిలోకి దిగుతున్నారు.ఈ ఎన్నికల్లో కీలక రాజకీయ పరిణామంగా, ఏఐఏడీఎంకే నుంచి బహిష్కరణకు గురైె డీఎంకే కూటమితో చేతులు కలిపిన సీనియర్ నేత ఓ. పన్నీర్‌సెల్వం తేని జిల్లాలోని బోడినాయకనూర్ నుంచి పోటీ చేయనున్నారు. గతంలో ఆయన ఈ నియోజకవర్గం నుంచి పలుమార్లు గెలుపొందారు.మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు గాను డీఎంకే 164 చోట్ల పోటీ చేస్తుండగా, మిగిలిన 70 సీట్లను మిత్రపక్షాలకు కేటాయించింది. పార్టీ సీనియర్లు, మంత్రులైన దురైమురుగన్, కేఎన్ నెహ్రూ, అన్బిల్ మహేశ్, సెంథిల్ బాలాజీ వంటి చాలా మందికి వారి సిట్టింగ్ స్థానాలనే మళ్లీ కేటాయించారు. అయితే, పొత్తులో భాగంగా మంత్రి మనో తంగరాజ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పద్మనాభపురం సీటును కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారు. ఈసారి ఎన్నికలుడీఎంకే కూటమి, ఏఐఏడీఎంకే-ఎన్డీఏ కూటమి, నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం (టీవీకే), నామ్ తమిళర్ కట్చి (ఎన్టీకే) మధ్య చతుర్ముఖ పోటీకి వేదిక కానున్నాయి. తాజా జాబితా విడుదలతో డీఎంకే ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసేందుకు సిద్ధమైంది.

# చంటి బిడ్డలతో మహిళల పోరాటం మరువలేనిది: నాదెండ్ల మనోహర్

అమరావతి


రాజధాని కోసం పోరాడుతున్న రైతులను పరామర్శించేందుకు జనసేన అధినేత, పవన్ వస్తుంటే గత ప్రభుత్వం ముళ్ల కంచెలు వేసి అడ్డుకున్న తీరును నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో ఒక నాయకుడిని ప్రజల వద్దకు వెళ్లకుండా ఇబ్బంది పెట్టడం అత్యంత దారుణమని ఆయన మండిపడ్డారు.రాష్ట్ర విభజనతో జరిగిన తీరని నష్టాన్ని పూడ్చుకునేందుకు రాజధాని కోసం అమరావతి రైతులు తమ భూములను త్యాగం చేశారని... అమరావతి అనేది కేవలం ఒక ప్రాంతం కాదు, అది రాష్ట్ర ప్రజలందరి మనోభావాలకు సంబంధించిన విషయమని



నాదెండ్ల పేర్కొన్నారు. మూడు రాజధానుల పేరుతో జగన్ చేసిన అరాచకాలు, రాష్ట్ర అభివృద్ధిని వెనక్కి నెట్టాయని ఆయన విమర్శించారు.స్వతంత్ర భారత చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా అమరావతి రైతులు దాదాపు 1631 రోజులు నిరంతరాయంగా పోరాటం చేశారని నాదెండ్ల కొనియాడారు. రాజ్యాంగ ప్రక్రియను విస్మరించి గత ప్రభుత్వం తీసుకున్న తుగ్లక్ నిర్ణయాలపై మహిళలు చంటి బిడ్డలను ఎత్తుకుని రోడ్లపైకి వచ్చి చేసిన పోరాటం మరువలేనిదని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. రాజధాని అమరావతిపై చట్టబద్ధత తీర్మానం ఆ రైతుల త్యాగాలకు దక్కిన గౌరవమని అన్నారు.

# "సీతారామచంద్ర స్వామి జాతర రథోత్సవ కార్యక్రమంలో" పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ గారు..





**అన్వేషనేత్రం ప్రతినిధి**

చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామంలో జరిగిన సీతారామచంద్రస్వామి జాతర రథోత్సవ కార్యక్రమంలో భక్తులతో, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ గారు  ఈ కార్యక్రమంలో చింతపల్లి మండలం మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ గారు, గ్రామ మాజీ సర్పంచ్ అంగురేకుల గోవర్ధన్ గారు, మాస భాస్కర్ గారు, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం గారు, మాజీ జడ్పీటీసీ హరినాయక్ గారు, శేఖర్ గౌడ్ గారు, మద్దెల కృష్ణ గారు, ఊరె లక్ష్మణ్ గారు, ఖలీల్ గారు, దేవస్థానం కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరాముని పట్టాభిషేకం



**సూర్యాపేట, మార్చి 28, అన్వేషనేత్రం :**

సూర్యాపేట జిల్లా కేంద్రం శ్రీ వేదాంత భజన మందిరంలో శనివారం వైభవోపేతంగా సీతారామచంద్రస్వామి మహా పట్టాభిషేకం నిర్వహించారు. రాజాధి రాజుగా స్వామివారు దర్శనమిచ్చారు. మహా పట్టాభిషేకం చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులు స్వామివారి పట్టాభిషేక మహోత్సవాన్ని చూసి పులకించిపోయారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం సీత, రామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వాహనంలో సూర్యాపేట పట్టణంలో పూర వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు,శ్రీ వేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్ కోశాధికారి సోమ అశోక్, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉప్పల లలిత ఆనంద్ ,సోమ సుమన్, ధరూరి రాఘవచార్యులు, తదితరులు పాల్గొన్నారు.








ఈరోజు విజయవాడలో జరుగుతున్న ఐ జే యూ 11వ




ప్లీనరీ సమావేశంలో ఐ జే యూ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డీ అమర్ సంఘనాయకులు మన యూనియన్ అధ్యక్షులు ఖాజా విరాహత్ అలీ గారు, ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ గారు, సీనియర్ జర్నలిస్ట్ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యురాలు కళ్యాణం రాజేశ్వరి గారు తదితరులతో...






న్యూఢిల్లీ పార్లమెంట్‌లో జన్ విశ్వాస్ (సవరణ) బిల్లుపై వరంగల్ ఎంపీ కడియం కావ్య తన గళాన్ని వినిపించారు. ఈ బిల్లులోని కొన్ని అంశాలపై ఆమె కీలక అభ్యంతరాలను వ్యక్తం చేశారు.   వ్యాపార సౌలభ్యం  పేరుతో నిబంధనలను డీక్రిమినలైజ్ చేయడం వల్ల నియంత్రణ వ్యవస్థ బలహీనపడే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. చట్టపరమైన శిక్షలను తగ్గించడం వల్ల ఉల్లంఘనలు పెరిగే అవకాశం ఉందని, దీనివల్ల ప్రజా ఆరోగ్యం, పర్యావరణం, మరియు కార్మిక హక్కులు దెబ్బతింటాయని ఆమె హెచ్చరించారు. ఈ సవరణలపై సమగ్రమైన మరియు విస్తృతమైన చర్చ జరిగిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.
"డా. కడియం కావ్య వరంగల్ ఎంపీ..."




ప్రయోగాత్మకంగా పైలెట్ ప్రాజెక్ట్ గా 5 మండలాలు.
సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు ఒకే గొడుగు కిందకు.
పారదర్శక సేవలు అందించడమే భూభారతి లక్ష్యం.
ప్రతి సర్వే నంబరుకు ఆధార్ మాదిరిగానే భూధార్ నెం.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# స్వతంత్ర పాలస్తీనాతోనే!

మరుభూమిగా మారిన గాజాలో ఇప్పుడిప్పుడే ప్రశాంతత నెలకొంటోంది. గాజాలో కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ ప్రతిపాదించిన 20 అంశాల శాంతి ప్రణాళిక తొలి దశ అమలులోకి రావడంతో స్థానికుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఇరుపక్షాలు బందీలను విడిచిపెట్టడంతో వారి కుటుంబాలతోపాటు ప్రజల్లోనూ కొంత ఉపశమనం కనిపిస్తోంది. పాలస్తీనా భూభాగంపై పశ్చిమ దేశాల మద్దతుతో ఏర్పడిందే ఇజ్రాయిల్. 365 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న గాజాపై అది పాల్పడిన బీభత్సం, విధ్వంసం ఈ శతాబ్దంలో మరెక్కడా చోటుచేసుకోలేదు. 67,682 మంది పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో చిన్నారులే 20,179 మంది. 28 వేల మంది మహిళలు, బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఇంతటి



మారణహోమానికి, విధ్వంసానికి పాల్పడిన ఇజ్రాయిల్‌కు ప్రధాన మద్దతుదారు అయిన ట్రంప్ శాంతి ప్రతిపాదన ఆధారంగానే హమాస్, ఇజ్రాయిల్ కాల్పుల విరమణకు అంగీకరించాయి. పరస్పరం బందీలను విడిచిపెట్టాయి. గాజా నుంచి కొంతవరకూ దళాలు వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో ఇజ్రాయిల్ తన పాత బుద్ధి చూపించుకుంది. తాజాగా, మరో తొమ్మిదిమంది పాలస్తీనియన్లను పొట్టనపెట్టుకోవడం దాని ఉన్మాదానికి నిదర్శనం. పాలస్తీనా ప్రజల సమస్య పరిష్కారమైతేనే గాజా, వెస్ట్‌బ్యాంక్‌లో ప్రశాంతత నెలకొంటుంది. 1967 నాటికి 78 శాతం భూభాగాన్ని ఆధీనంలోకి ఇజ్రాయిల్ తెచ్చుకుంది. కొత్తగా స్వాధీనం చేసుకున్న 22 శాతం భూభాగాన్ని ఖాళీ చేయాలని ఐరాస అనేక తీర్మానాలు చేసిన బుట్టదాఖలు చేసిన చరిత్ర టెల్ అవీవ్‌ది. పాలస్తీనా ప్రజలతో చర్చల అనంతరం

### 1993, 1995లో చేసుకున్న ఓస్లో ఒప్పందాల అమలుకూ మోకాలడ్డింది.

గత రెండేళ్ల మారణహోమంతో ఇజ్రాయిల్ రక్తపిపాసిగా ప్రపంచ ప్రజల మనసుల్లో ముద్రపడిపోయింది. అమెరికా సహా ప్రపంచ దేశాల్లో నిరసనలు పెల్లుబికాయి. ఇంతకాలం వత్తాసు పలికిన పశ్చిమ దేశాలుసైతం స్వతంత్ర పాలస్తీనా పల్లవి అందుకునేంతగా ఒత్తిడి పెరిగిపోయింది. మొదట పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానన్న ట్రంప్ అందువల్లే శాంతి ప్రణాళిక పల్లవి అందుకున్నారు. ప్రణాళికలో పాలస్తీనా ప్రజల ఆకాంక్ష, ప్రపంచ ప్రజానీకం మద్దతు పొందిన స్వతంత్ర పాలస్తీనాకు ఎటువంటి ప్రాధాన్యత లేకపోవడం దారుణం. తాజా ప్రణాళికపై ప్రపంచ దేశాల నేతల సమక్షంలో ట్రంప్ ఆర్భాటంగా సంతకాలు చేసినా, ఇజ్రాయిల్ ప్రధాని సాకులు చెప్పి ఎగ్గొట్టారు. స్వతంత్ర పాలస్తీనాకు మోకాలడ్డుతున్న ఇజ్రాయిల్%®% తదుపరి ప్రణాళికలను ఎలా అమలు చేస్తుందో చూడాలి. హమాస్ ఇప్పటికీ ప్రజల్లోనే ఉంది. ఇజ్రాయిల్ వైఖరి చూస్తే దాని మారణహోమం ఆగినా, ముగియలేదనేది స్పష్టం. మధ్య ప్రాచ్యం అంతా ఇజ్రాయిల్ రేపిన మంటలే! తనపై దాడులపై ఖతార్ కన్నెర్ర చేయడంతో నెతన్యాహుతో ట్రంప్ క్షమాపణ చెప్పించాల్సి వచ్చింది. అమెరికాతో మిత్రదేశాలుగా ఉన్న ఇతర దేశాలు తమ భద్రతపై ఆందోళనతో ఉన్నాయి. 'ఆకాశం నిర్మలంగా ఉంది. తుపాకులు మూగబోయాయి. సైరన్లు ఆగిపోయాయి. ఎట్టకేలకు ప్రశాంతంగా ఉన్న పవిత్ర భూమిలో సూర్యుడు ఉదయించాడు'%®% అంటూ ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ట్రంప్ చేసిన ప్రసంగాన్ని అక్కడి ఎంపీలే అడ్డుకున్నారు. స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు చేయాల్సిందేనని ప్లకార్డులు చూపారు. ఇన్నేళ్లు రక్తపాతాన్ని స్పాన్సర్ చేసి ఇప్పుడు శాంతి వచనాలు చెబుతున్న ట్రంప్%®% ఇకనైనా పక్షపాతంతో కాకుండా స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు బాటలు వేస్తేనే%®% శాంతి నెలకొంటుంది. గతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాల్లా%®% తుంగలో తొక్కకుండా ఇజ్రాయిల్‌ను అడ్డుకోవాల్సిన బాధ్యత అమెరికాదే. మరోసారి దూకుడుకు, దురాక్రమణకు పాల్పడకుండా నివారించేలా ఒత్తిడి చేయాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజంపైనా ఉంది. పాలస్తీనా భూభాగాల ఆక్రమణకు స్వస్తి చెప్పి, ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాలను అమలు చేయాల్సిన బాధ్యత ఇజ్రాయిల్‌ది. 1967కి ముందునాటి సరిహద్దుల ప్రాతిపదికన జెరూసలేం రాజధానిగా స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పాటైతేనే న్యాయమైన, శాశ్వతమైన శాంతి నెలకొంటుంది.

# బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

# రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

**ముంబయి :**

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ అలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





**అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.**

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ–పేపర్ చందా ఈ–పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %కూశ్రీంశీ =ఝుం% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# రూపాయి చారిత్రాత్మక పతనం

## డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.





పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా దంపతుల రాజకీయ వారసురాలు పరకాల కాబోయే ఎమ్మెల్యే శ్రీమతి కొండా సుస్మిత పటేల్ (చిట్టక్క) గారి జన్మదిన శుభ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారిమనమడు చిన్ని మురళీకృష్ణ పటేల్ (కన్నయ్య) ఫోటో బహుకరించిన కొండా టీం సిద్ధం వెంకటేష్ పటేల్ పిఏ పిల్లి కృష్ణ గారు

# పాలకుర్తి నియోజకవర్గంలోనీ వల్మీడి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవం









పాలకుర్తి నియోజకవర్గంలోనీ వల్మీడి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవం స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ..

పాలకుర్తి మండలంలోని వల్మీడి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ప్రసిద్ధిగాంచిన ఉత్సవాన్ని దర్శించేందుకు పరిసర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. గ్రామమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది..ఈ మహోత్సవంలో స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, పుస్తె మెట్టలు సమర్పించి సంప్రదాయబద్ధంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, వేద మంత్రోచ్చారణల నడుమ, పండితుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తులను ఆకట్టుకున్నాయి..కళ్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు అత్యంత భక్తి, శ్రద్ధలతో సాగాయి. స్వామివారి కల్యాణం కళ్లారా చూసిన భక్తులు తమ జీవితంలో ఒక ప్రత్యేక అనుభూతిగా భావించారు. గ్రామంలో ప్రత్యేకంగా అలంకరించిన దేవాలయం, విద్యుత్ దీపాలతో ప్రకాశించిన వీధులు ఉత్సవానికి మరింత శోభను చేకూర్చాయి..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు.. కలిసి సుమారు 10 వేల మందికి అన్నదానం ఏర్పాటు చేయడం విశేషం. అన్నదానం కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించబడింది. భక్తులకు శుభ్రంగా, సమృద్ధిగా భోజనం వడ్డించి నిర్వాహకులు సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం పట్ల భక్తులు ప్రశంసలు కురిపించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. శ్రీరామనవమి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. శ్రీరాముడి జీవితం మనకు సత్యం, ధర్మం, న్యాయం మార్గంలో నడవాలని బోధిస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ ఐక్యతతో, శాంతియుతంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. వల్మీడి గ్రామంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించబడుతుందని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూలతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భక్తులందరికీ ఆరోగ్యం, ఆనందం కలగాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతమైందని అభినందించారు..ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నెరిటీ లక్ష్మీ చంద్రయ్య, ఆలయ ధర్మకర్తలు, మార్కెట్ చైర్మన్ లు, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లు, బ్లాక్ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం మీద వల్మీడి గ్రామంలో జరిగిన ఈ శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవం భక్తి, సేవా భావానికి ప్రతీకగా నిలిచింది..




















# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పరామర్శ



వీధి కుక్కల దాడిలో కంటిచూపు కోల్పోయిన బాలుడు
భువనగిరిలో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన చిన్నారి ప్రియాంష్
దురదృష్టవశాత్తూ కంటిచూపు కోల్పోయిన బాలుడు
చిన్నారి పరిస్థితి తెలుసుకుని ఆవేదన వ్యక్తం చేసిన ఎంపీ చామల
హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో బాలుడిని పరామర్శించిన ఎంపీ
బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు అంతే నల్లగొండ జిల్లాలో రాష్ట్రము లో ఏ కులమైన ఏ మతమైన ఆయన అక్కర్లేదు అందర్నీ ఆదరించే గొప్ప మనసున్న నాయకుడు కిరణ్ కుమార్ రెడీ







తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ 2026-27 సమావేశాలలో భాగంగా శాసనసభ సభ్యులు మరియు యావత్ ప్రపంచం మానసికంగా,ఉత్సాహంగా,ఉల్లాసంగా,ఆహ్లాదకరంగా ఉండాలంటే క్రీడలు అత్యంత ప్రాధాన్యతమని భావించి,ఈరోజు ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ఫుట్బాల్ గేమ్ లో శాసనసభాధిపతి గారు కెప్టెన్ గా,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉల్లాసంగా ఎమ్మెల్యే లను ప్రోచహిస్తూ మరో కెప్టెన్ గా ఉండి శాసనసభ్యులతో ఆడిన గేమ్ లో కీలక సమయంలో గోల్ సాధించిన  నాగార్జునసాగర్ శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి



**హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ శాసన సభ్యుల స్పోర్ట్స్ మీట్ -- 2026 తొలి ఎడిషన్ లో సహచర ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి గారితో కలిసి ఉచ్చంగా పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూదన్ రెడ్డి**

దేవరకద్ర నియోజకవర్గం : భూత్పూర్ మున్సిపాలిటీ అమిస్తాపూర్ లో మరియు మూసాపేట్, అడ్డాకుల మండలాలలోని వేముల, దాసరిపల్లి, కొమ్మిరెడ్డిపల్లి, గౌరిదేవి పల్లి, కందూరు, అడ్డాకుల్, వర్నే గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలలో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి. కవిత మధుసూదన్ రెడ్డి గారు, ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, తమ సొంతింటి కల నెరవేర్చడం కాకుండా వారికి వస్తువులు ఇవ్వడం మీకు ఆర్థికమైన్ ఏ ఇబ్బందులు ఉన్న నన్ను కలవండి చేప్పిన గొప్ప మనస్సున్న వ్యక్తిత్వంగలది ఎమ్మెల్యే













జియంఆర్ గారి సతీమణి వారు ధన్యవాదాలు తెలియజేశారు.
అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తమ కుటుంబం తరపున (కొత్త బట్టలు పెట్టిన) నూతన వస్త్రాలు అందజేశారు.

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా
దేవరకద్ర నియోజకవర్గం









# "పైడిపల్లిలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని విన్నపం




అన్వేషనేత్రం ప్రతినిధి

వరంగల్ మహానగర పాలక సంస్థ (+జివీజ) పరిధిలోని పైడిపల్లి గ్రామంలో ఎలక్ట్రిక్ వాహనాల (జుఎ) ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. లి పైడిపల్లిలో సుమారు 5 ఎకరాల ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందని, అక్కడ ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈవీ బస్సుల నిర్వహణ ద్వారా స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని, దీనివల్ల ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

## శ్రీరామనవమి



సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం రామచంద్రపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం లో కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్..

## మా నాయకుడు రాహుల్ గాంధీ చెప్పినట్టు జిత్నా అబాది ఉత్నే ఇసెదరి అని చెప్పినట్లు కుల గణన చేశాం..

సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ..



ముఖ్యమంత్రి గారు బలహీన వర్గాల పక్షపాతి..
మా పార్టీలో బలహీన వర్గాల మంత్రులం కొండ సురేఖ ,
వాకిటి శ్రీహరి, నేను కలిసి మాకు రావాల్సిన వాట పై సమావేశం నిర్వహించాం..
మేము వషం రిజర్వేషన్లు అడ్డుకోలేదు.. బలహీన వర్గాల రిజిస్ట్రేషన్లను అడ్డుకోవద్దు..
బీసీ సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం.
బీసీ సంక్షేమ శాఖ లో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం..

## వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు విషయం అసంబ్లీలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడం అదుభతము హర్షణీయం






నల్గొండ జిల్లా తుంగతుర్తి శాసనసభలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ తెలంగాణలో వడ్డెర సామజికవర్గం ఎంత వెనుక బాటుతనము అనుభవిస్తున్నదో ఎమ్మెల్యే గారికి తెలుసు అన్ని కులాల మతాల పై అదుభతమైన అవగావన ఉన్న వాడు కాబట్టి రాష్ట్రములో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అసంబ్లీలో ప్రభుత్వం దురుష్టి తీసుకెళ్లడం పట్ల తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘాల నాయకులు వడ్డెర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వడ్డెర మేలుకొలుపు సంఘమ్ రాష్ట్ర అధ్యక్షుడు ఐఏస్టీయూసి జిల్లా అధ్యక్షుడు అలకుంట్ల బాలకృష్ణ మరి కొంతమంది నాయకులు కలసి అయన చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతల తెలిపారు

# రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించడానికి అవసరమైన ప్రణాళికలు

అన్వేషనేత్రం ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మంత్రి సురేఖ అధికారులు పాల్గొన్నారు సీఎం రేవంత్ రెడ్డీ మాట్లాడుతు అద్దె భవనాల్లో కాకుండా వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు సొంత భవాల్లో కొనసాగేలా కార్యాచరణను సిద్ధం చేయాలన్నారు. శాసనసభ సమావేశ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు అంగన్‌వాడీ చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం "తొలి ముద్ద"ను ముఖ్యమంత్రి గారు లాంఛనంగా ప్రారంభించారు. ఇదే సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, "పిల్లలకు పౌష్టికాహారం అందించాలి. వారి ఆరోగ్యంపై ప్రధానంగా దృష్టి పెట్టాలన్న ఆలోచనతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని చేపట్టాం. తల్లి గర్భంతో ఉన్నప్పుడు తల్లితో పాటు కడుపులోని శిశువు, అలాగే పుట్టిన తర్వాత పిల్లలకు ఎలాంటి పోషకాహారం అందించాలన్న అంశాలపై సమగ్రంగా చర్చించిన తర్వాత ఈ కార్యాచరణ చేపట్టాం.అయితే, ప్రభుత్వం ఎంత మంచి కార్యక్రమం తీసుకొచ్చినా, క్షేత్రస్థాయి సిబ్బంది సరిగా అమలు చేసినప్పుడే దీనికి గుర్తింపు గౌరవం లభిస్తాయి. ఆ గురుతర బాధ్యత మీదే. శాసనసభ సమావేశ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు అంగన్‌వాడీ చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం "తొలి ముద్ద"ను ముఖ్యమంత్రి గారు లాంఛనంగా ప్రారంభించారు. ఇదే సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీని ప్రారంభించారు. ఈ





సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, "పిల్లలకు పౌష్టికాహారం అందించాలి. వారి ఆరోగ్యంపై ప్రధానంగా దృష్టి పెట్టాలన్న ఆలోచనతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని చేపట్టాం. తల్లి గర్భంతో ఉన్నప్పుడు తల్లితో పాటు కడుపులోని శిశువు, అలాగే పుట్టిన తర్వాత పిల్లలకు ఎలాంటి పోషకాహారం అందించాలన్న అంశాలపై సమగ్రంగా చర్చించిన తర్వాత ఈ కార్యాచరణ చేపట్టాం.అయితే, ప్రభుత్వం ఎంత మంచి కార్యక్రమం తీసుకొచ్చినా, క్షేత్రస్థాయి సిబ్బంది సరిగా అమలు చేసినప్పుడే దీనికి గుర్తింపు గౌరవం లభిస్తాయి. ఆ గురుతర బాధ్యత మీదే అని అధికారులకు ఆదేశించారు



తెలంగాణ ప్రభుత్వ విప్‌గా నియమితులైన నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం గారిని అసెంబ్లీ ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత క్రియాశీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తున్నాని ఎంపీ గారు తెలపడం జరిగింది..







నార్కెట్ పల్లి పట్టణంలో శ్రీ రామ్ నగర్ కాలనీ లో శ్రీ శ్రీ శ్రీ సీత రామచంద్ర స్వామి వారి కళ్యాణం కార్యక్రమం లో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ జేరిపోతుల భరత్ నాగలక్ష్మి దంపతులు మరియు గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్లు కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




తెలంగాణ శాసన సభ్యుల స్పోర్ట్స్ మీట్ 2026 తొలి ఎడిషన్ ప్రారంభ కార్యక్రమం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు మరియు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం అనేకమంది ఎమ్మెల్యేలు ఉల్లాసంగా పాల్గొన్నారు...






అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## ఆట



# రాజస్థాన్ రాయల్స్ వాటా దక్కించుకున్న షేన్ వార్న్



రాజస్థాన్ రాయల్స్ విక్రయంతో ఆస్ట్రేలియా దిగ్గజం, దివంగత క్రికెటర్ షేన్ వార్న్ కుటుంబానికి భారీ జాక్?పాట్ తగిలింది. ఫ్రాంచైజీ విక్రయించగా వచ్చిన మొత్తంలో వార్న్ ఫ్యామిలీకి 3 శాతం వాటా దక్కనుంది. దీంతో అతడి కుటుంబానికి రూ.400ం కోట్లు దక్కనున్నాయి. 2008 ఐపీఎల్ తొలి సీజన్?కుగానూ రాజస్థాన్? రాయల్స్ షేన్ వార్న్?ను దక్కించుకుంది. అతడు 2008-2011 మధ్య కాలంలో నాలుగు సీజన్లపాటు రాజస్థాన్?కు ఆడాడు. ఈ సమయంలో వార్న్ మొత్తం రూ.9.35 కోట్ల శాలరీ అందుకున్నాడు. అయితే శాలరీతోపాటు రాజస్థాన్?కు ఆడినన్ని రోజులు ఫ్రాంచైజీ నుంచి ఏటా 0.75 శాతం వాటా దక్కించుకున్నాడు. అలా ఆర్ఆర్ తరపున నాలుగు సీజన్లు ఆడిన వార్న్?కు మొత్తం 3 శాతం వాటా దక్కింది. గత 18ఏళ్లుగా వాటా అలాగే కొనసాగుతూ వచ్చింది. తాజాగా రాజస్థాన్ ఫ్రాంచైజీని విక్రయించారు. ఈ మొత్తం ఫ్రాంచైజీని అమెరికాకు చెందిన వ్యాపారవేత్త కల్ సొమానీకు చెందిన కన్సార్షియం రూ.15,300 కోట్ల ధరకు ఈ ఫ్రాంఛైజీని దక్కించుకుంది. దీంతో ఈ 3 శాతం వాటా విలువ కూడా అమాంతం పెరిగింది. అందులో సుమారు రూ.460 కోట్ల దాకా వార్న్ కుటుంబానికి అందుతాయని ప్రచారం సాగుతోంది. అయితే రాజస్థాన్ విక్రయం డీల్?కు బీసీసీఐ ఆమోదం తెలుపాల్సి ఉంది.ఐపీఎల్ టైటిల్ అందుకున్న తొలి కెప్టెన్?గా వార్న్? పేరిట అరుదైన రికార్డు ఉంది. తొలి సీజన్ (2008)?లోనే రాజస్థాన్ రాయల్స్?కు కెప్టెన్?గా వ్యవహరించిన అతడు జట్టును ఛాంపియన్?గా నిలిపాడు. ఫైనల్?లో చెన్నై సూపర్? కింగ్స్?పై రాజస్థాన్ విజయం సాధించింది. ఆ సీజన్?లో అతడు 15 మ్యాచ్?ల్లో 19 వికెట్లతో రాణించాడు. ఆ తర్వాత మూడు సీజన్లపాటు ఐపీఎల్? ఆడాడు. 2011 తర్వాత ఐపీఎల్?కు రిటైర్మెంట్ ఇచ్చేశాడు. ఓవరాల్?గా వార్న్ ఐపీఎల్?లో 54 మ్యాచ్?ల్లో 57 వికెట్లు పడగొట్టాడు.వార్న్?కు ముగ్గురు పిల్లలున్నారు. ఒకవేళ రాజస్థాన్ నుంచి ఈ షేర్ దక్కితే అది తమ పిల్లలకు చేరే అవకాశం ఉంది.




# దక్షిణాఫ్రికాదే టీ20 సిరీస్..

## ఐదో టీ20లో

## న్యూజిలాండ్‌పై ఘన విజయం

సొంత గడ్డపై న్యూజిలాండ్ జట్టుకు పరాభవం ఎదురైంది. 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను దక్షిణాఫ్రికా కైవసం చేసుకుంది. బుధవారం క్రైస్ట్‌చర్చ్ వేదికగా జరిగిన ఐదో టీ20 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు 33 పరుగుల తేడాతో న్యూజిలాండ్ జట్టుపై గెలుపొందింది. తద్వారా టీ20 సిరీస్‌ను 3-2తో గెలుపొందింది.ఐదో టీ20 మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 187 పరుగులు సాధించింది. సఫారీ బ్యాటర్లలో కానర్ ఎస్టర్‌హుయిజెన్ (75; 33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసకర హాఫ్ సెంచరీ చేశాడు. రూబిన్ హెర్మాన్ (39), వియాన్ ముల్డర్ (31), డయాన్ ఫోరెస్టర్ (21 నాటౌట్) రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో బెన్ సియర్స్ రెండు వికెట్లు పడగొట్టగా.. జాకరీ ఫౌల్క్స్, జోష్ క్లార్క్సన్ చెరో వికెట్ సాధించారు. అనంతరం 188 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ టీమ్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 154 పరుగులకే పరిమితమైంది. న్యూజిలాండ్ బ్యాటర్లలో బెవోన్ జాకబ్స్ (36; 19 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించాడు. జేమ్స్ నీషమ్ (24), డేన్ క్లీవర్ (24) లు పర్వాలేదనిపించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఒట్నీల్ బార్ట్‌మాన్, గెరాల్డ్ కోట్జీ, వియాన్ ముల్డర్‌లు తలా రెండు వికెట్లు సాధించారు. కేశవ్ మహారాజ్ ఓ వికెట్ పడగొట్టాడు.

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక




## సినిమా

CINEMA




# రణ్‌వీర్ తదుపరి చిత్రంపై ఆసక్తి

'ధురంధర్ 2' బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. 7 రోజుల్లోనే రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ స్పై థ్రిల్లర్.. టూ థౌజండ్ క్రోర్ దిశగా దూసుకెళుతోంది. ఈ మూవీ గ్రాండ్ సక్సెస్ తర్వాత రణవీర్ సింగ్ తదుపరి ఏ మూవీ చేయబోతున్నాడన్న ఆసక్తి అందరిలో నెలకొంది. అయితే ధురంధర్ ఊహించని హిట్ తర్వాత పర్హాన్ అక్తర్‌కు హ్యాండిచ్చాడు గల్లీబాయ్. 'డాన్ 3' ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నాడు. అంతకు ముందు సౌత్ దర్శకులు ప్రశాంత్ వర్మ, బాసిల్ జోసెఫ్‌తో కొంత కాలం ట్రావెల్ చేసి.. వాళ్ల టైం, ఎనర్జీని వేస్ట్ చేయించి తర్వాత గుడ్ బై చెప్పిన ఎక్స్‌పీరియన్స్ ఈ హీరోది. బోయపాటి శీను, ఎస్ శంకర్ కూడా రణవీర్ సింగ్‌ను సెట్ చేసేందుకు ట్రై చేస్తున్నారట. కానీ రణవీర్ మాత్రం ఓ బాలీవుడ్ దర్శకుడికి కమిటయ్యాడని తెలుస్తోంది. రణవీర్ నెక్స్ట్ జాంబిస్ స్టోరీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. స్కామ్ 1992 అసిస్టెంట్ డైరెక్టర్, లూటేరే సిరీస్ తెరకెక్కించిన జై మెహతా ఈ సినిమాను దర్శకత్వం వహించబోతున్నట్లు తెలుస్తోంది.




# ధురంధర్ ప్రచారంపై చర్యలు తప్పవు

దర్శకుడు ఆదిత్య ధర్ తన తాజా చిత్రం 'ధురంధర్: ది రివెంజ్' పై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారంపై స్పందించారు. నెట్టింట వైరల్ అవుతున్న ఒక మార్ఫింగ్ ఫోటోపై ఆయన స్పష్టతనిచ్చారు. అది సినిమాకు సంబంధించినది కాదంటూ పోస్ట్ పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా 'ధురంధర్2' చిత్రానికి లభిస్తోన్న ఆదరణ చూసి నా హృదయం ఆనందంతో ఉప్పొంగుతోంది. అయితే, కొంతమంది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉపయోగించి మా అధికారిక ప్రోమోలను మారుస్తూ తప్పుడు కథనాలను సృష్టిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. ముఖ్యంగా, ఈ చిత్రంలోని హంజా (జస్కీరత్) పాత్ర తలపాగా ధరించి సిగరెట్ తాగుతున్నట్లు ఉన్న ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది పూర్తిగా అబద్ధం. మా సినిమాలో కానీ, మేము విడుదల చేసిన ఏ ఇతర అధికారిక వీడియోల్లో కానీ అలాంటి సీన్ లేదు. ఇది కేవలం ఉద్దేశపూర్వకంగా అలజడులు సృష్టించాలని కొందరు చేస్తోన్న పని. సిక్కులు అంటే నాకెంతో గౌరవం. ఈ చిత్రంలో ప్రతి పాత్రను ఎంతో బాధ్యతతో వారిపై గౌరవంతోనే చిత్రీకరించాం. ఏఐతో సృష్టించిన ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరుతున్నాను. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటాను అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా తెరకెక్కిన 'ధురంధర్ 2' మార్చి 19న విడుదలైంది. తొలిరోజు నుంచే వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఏడు రోజుల్లో రూ.1000కోట్ల క్లబ్‌లో చేరినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటివరకూ రూ.1,006 కోట్లు తన ఖాతాలో వేసుకుంది.



# ఉస్తాద్‌లో పవన్ కళ్యాణ్ ఎంట్రీ అదుర్స్

పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'సినిమాలో పవన్ ఎంట్రీ సీన్‌పై సోషల్ మీడియాలో వచ్చిన ట్రోల్స్‌పై హరీశ్ శంకర్ స్పందించారు. ఆయన జీప్‌లో నుంచి రెండుసార్లు దిగడం ఒకే సీన్‌లో చూపించారని కొందరు విమర్శించారు. దీనిపై హరీశ్ స్పందిస్తూ తనకు రెండు ఎంట్రీలు నచ్చాయని అందుకే పెట్టినట్లు తెలిపారు. కొన్నికొన్ని సన్నివేశాల్లో స్వేచ్ఛ తీసుకుంటా. ఉస్తాద్ భగత్ సింగ్‌లో పవన్ (ఖజీలిజీని ఐజీ÷ూజీని) ఫస్ట్ జీప్‌లో నుంచి దిగుతారు. ఆ సమయంలో ఒక బాడీ పడుతుంటే ఆయన దిగడం చూపించా. ఆ తర్వాత మళ్లీ జీప్ నుంచి జంప్ చేస్తూ కిందకు వస్తారు. ఇదేంటి రెండుసార్లు ఎలా దిగారని కొందరు అన్నారు. అలాంటివి పట్టించుకోను. నాకు రెండు షాట్లూ నచ్చాయి. నేను ఒక షాట్ తీశా. మాస్టర్ ఇంకోటి తీశారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434